క్లుప్తంగా

వైఎస్ షర్మిల రికార్డ్‌పై హర్షం

దేవరుప్పుల: వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల ప్రజాసమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా న్యాయపోరాటానికి చేపట్టిన పాదయాత్ర ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు కావవడంపై ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 3,800 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసిన తొలి మహిళగా ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించడం పార్టీ శ్రేణులకు గర్వంగా ఉందన్నారు.

సుధాకర్‌రావుకు గులాబీశ్రేణుల శుభాకాంక్షలు



దేవరుప్పుల: ఆరోగ్య శ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు రాష్ట్ర చైర్మన్‌గా నియామకమైన డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావుకు టీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మొలుగూరి రమేష్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ పాము మోహన్, సీతారాంపురం సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, కామారెడ్డి గూడెం ఎంపీటీసీ మహ్మద్ జాకీర్, పెద్దమడూరు మాజీ సర్పంచ్ బోనగిరి నరసింహ, భాస్కర్ పాల్గొన్నారు.

ఒకరికి జైలు

లింగాలఘణపురం: డ్రంకెన్‌డ్రైవ్ కేసులో దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లికి చెందిన గడారి పాల్సన్‌కు రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమానాను సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటరాంనర్సయ్య విధించినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. ఈ నెల 16న ఆర్టీసీ కాలనీ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా డ్రంకెన్‌డ్రైవ్ టెస్ట్‌లో మద్యం సేవించినట్లు తేలడంతో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా జైలు శిక్ష విధించినట్లు ఎస్సై వివరించారు.

భూ వివాదంలో గాయాలు

లింగాలఘణపురం: మండలంలోని క్లాంలో గురువారం ఓ భూమి వివాదంలో తాటిపాముల బాలకృష్ణకు గాయాలయ్యాయి. సంఘటనకు సంబంధించి బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. క్లాంలో సర్వే నంబర్ 417 నుంచి 423 వరకు గల భూమి వివాదాస్పదమౌతుంది. గురువారం జనగామకు చెందిన డాక్టర్ వెంకటేశ్వర్లు కొంత మందితో అక్కడికి వచ్చి తమకు చెందిన భూమిలో నంబర్‌లేని ట్రాక్టర్‌తో దున్నుతున్నాడు. అక్కడే ఉన్న మా అన్న తాటిపాముల వెంకటేశ్, నేను అడ్డుకుంటుండగా ట్రాక్టర్‌తో ఢీకొట్టేందుకు ప్రయత్నించారని అక్కడి నుంచి తప్పించుకోగా వెంకటేశ్వర్లుతో వచ్చిన ఐదుగురు వ్యక్తులు పదునైన బ్లేడుతో తమను గాయపరిచారని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు చెప్పారు. ఈ విషయంపై ఎస్సై ప్రవీణ్‌ను వివరణ కోరగా ఫిర్యాదు వచ్చిన మాట వాస్తవమేనని గత కొంత కాలంగా ఆ భూమిపై వివాదం జరుగుతుందని, విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు.


చికిత్స పొందుతున్న రైతు మృతి



కుమారస్వామి (ఫైల్)

రఘునాథపల్లి: మండలంలోని కుర్చపల్లి గ్రామానికి చెందిన బత్తుల కుమారస్వామి (32) అనే రైతు కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా పురుగుల మందు తాగి వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించిన సంఘటన గురువారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా.. గ్రామానికి చెందిన కుమారస్వామి భార్య కళ్యాణితో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 11న ఇంట్లో జరిగిన చిన్న పాటి గొడవ, ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెందిన కుమారస్వామి పురుగుల మందు తాగాడు. కుటుబ సభ్యులు వెంటనే వరంగల్ ఎంజీఎంకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున మృతిచెందాడు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య కళ్యాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రఘుపతి తెలిపారు. అందరితో కలివిడిగా ఉండే కుమారస్వామి మరణం పట్ల గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

మనవడి మృతిని తట్టుకోలేక నానమ్మ..



సోమన్న (ఫైల్)



ఎల్లమ్మ (ఫైల్)

పాలకుర్తి: మనవడి మృతి తట్టుకోలేని ఓనాన్నమ్మ మృతి చెందింది. మండలంలోని ఈరవెన్ను గ్రామంలో దామెర మల్లమ్మ -వీరయ్యల కుమారుడు సోమన్న (35) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. హైదరాబాద్‌లో ఉంటున్న ఎల్లమ్మ(75) మనవడి మృతిని తట్టుకోలేక గురువారం మృతి చెందింది. ఒకే కుటుంబంలో ఒకరోజు వ్యవధిలో ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

దాతల సహకారాన్ని వినియోగించుకోవాలి

• జిల్లా విద్యాధికారి రాము

దేవరుప్పుల : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని వినియోగించుకోవాలని జిల్లా విద్యాధికారి కె.రాము సూచించారు. శ్రీ సత్యసాయి ట్రస్ట్ ఫర్ యూనివర్సల్ వెల్ఫేర్, చిర్ర సాయిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో రూ.8 లక్షల విలువ చేసే నోట్‌బుక్స్, గ్లాసులు గురువారం పంపిణీ చేశారు. కామారెడ్డి గూడెం ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్‌ఎం ఇ.శ్రీలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డీఈఓ మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. కల్నల్ డాక్టర్ చిర్ర నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మనం బతకడమే కాకుండా పదిమందిని బతికించేందుకు సహాయం అందించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ కనకయ్య, జిల్లా సెక్టోరియల్ అధికారి తోటరాజు, ఎంఈఓ అప్పిడి చంద్రారెడ్డి, మండల నోడల్ అధికారులు సీహెచ్.ఉపేందర్, విష్ణుమూర్తి, డీసీఈబీ సహాయ కార్యదర్శి రామరాజు తదితరులు పాల్గొన్నారు.



నోట్‌బుక్స్ అందజేస్తున్న దాతలు

ముత్తిరెడ్డికే టికెట్ ఇవ్వండి

• ఏఎంసీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం

జనగామ: మెజార్టీ పార్టీ శ్రేణులు ముత్తిరెడ్డి వైపే ఉన్నారు.. మూడోసారి టికెట్ ఇవ్వండి.. గెలిపించుకునే బాధ్యత తమదే అని జనగామ ఏఎంసీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నియోజకవర్గ పరిధి 8 మండలాల నాయకులు, కార్యకర్తలు, పసుల ఏబేలుతో కలిసి సిద్ధిలింగం మాట్లాడారు. జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి ఒక సామాజిక వర్గం కోసం పనిచేయడం సరికాదన్నారు. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న జనగామలో 2009లో అడుగుపెట్టిన ముత్తిరెడ్డి.. గులాబీ జెండా ఎగురవేడంలో ముఖ్య భూమిక పోషించాడని చెప్పారు. పొన్నాల లక్ష్మయ్య లాంటి బిగ్ లీడర్‌ను రెండుసార్లు ఓడించిన యాదగిరిరెడ్డిపై ఇంతమంది కుట్రలు పన్నడం సిగ్గుచేటన్నారు. జనగామ అభివృద్ధిలో ముత్తిరెడ్డి పాత్ర కీలకమని, ఈ విషయంలో ఎవరు చర్చకు వచ్చినా నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కేసీఆర్ వందశాతం ముత్తిరెడ్డికి టికెట్ ఇస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం హైదరాబాద్‌లో జరిగే సమావేశానికి వెళ్లారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బూరెడ్డి ప్రమోద్‌రెడ్డి, కౌన్సిలర్లు జూకంటి లక్ష్మీశ్రీశైలం, కర్రె శ్రీనివాస్, మల్లాగారి చంద్రకళరాజు, ఎండీ. సమ్మద్, అనిత, స్వరూప, కోఆప్షన్ సభ్యులు మసిఉర్ రెహమాన్, మల్లవరపు అరవింద్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

'రెట్టింపు మెజారిటీతో గెలిపిస్తాం'

తరిగొప్పుల: సీఎం కేసీఆర్ మరోసారి జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఇస్తే గతంలో కంటే రెట్టింపు మెజారిటీతో గెలిపించి తీరుతామని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్య అధ్యక్షతన గురువారం మండలకేంద్రంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వెంటే అండగా ఉంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. జెడ్పీటీసీ ముద్దసాని పద్మజావెంకట్‌రెడ్డి, సర్పంచ్ దామెర ప్రభుదాస్, ఎంపీటీసీ మధుసూదన్‌రెడ్డి, జొన్నగోని సుదర్శన్‌గౌడ్ పాల్గొన్నారు.

కుట్రలు ఆపాలి

బచ్చన్నపేట: జనగామ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి బీఆర్ఎస్ నాయకుల మధ్య కుట్రలు ఆపాలని సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బావండ్ల కృష్ణంరాజులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్‌లో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి మూడోసారి కూడా ఎమ్మెల్యేగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని గెలిపిస్తామని తీర్మానం చేశారు. అనంతరం హైదరాబాద్‌కు నాయకులు తరలివెళ్లారు. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దూడల కనుకయ్య, సర్పంచ్‌లు నరెడ్ల బాల్‌రెడ్డి, కోనేటి స్వామి, మధుప్రసాద్, ఎంపీటీసీలు కర్నాల వేణుగోపాల్, నాయకులు రాజు, సిద్దిరాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం

తండాలకు బీటీ రోడ్లు వేయాలి



సేవాలాల్ నూతన కమిటీ

నర్మెట: గిరిజన తండాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని సేవాలాల్ జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు ధరావత్ రమేష్ ఆధ్వర్యాన ధరావత్ తండా, బీక్యాతండాల్లో గురువారం సేవలాల్ నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరైన రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు తంటాలు పడుతున్నారని, ఆపదలో 108 వాహనం వచ్చే పరిస్థితులు లేవన్నారు. ప్రజాపతినిధుల నిర్లక్ష్యంతో కనీస మౌలిక వసతులకు నోచుకోలేదన్నారు. ధరావత్‌తండా అధ్యక్షుడిగా బానోత్ రమేష్, ఉపాధ్యక్షులుగా బిలియా, సంతోష్, ప్రధాన కార్యదర్శిగా అనిల్, కార్యదర్శిగా జయరాం, కోశాధికారిగా కిషన్‌ను ఎనున్నకున్నారు.

నివాళి



చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శాగ రామస్వామి గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి చిన్నపెండ్యాల చేరుకొని ఆయన పార్థివదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్‌లు ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, నాయకులు జనగాం యాదగిరి, కేశిరెడ్డి రాకేష్‌రెడ్డి, రంగు రవి, రాజు ఉన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

తరిగొప్పుల/నర్మెట: విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన జిల్లా వ్యాప్త సైకిల్ యాత్ర తరిగొప్పుల, నర్మెట మండల కేంద్రాల్లో గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మన ఊరు-మన బడి పథకాన్ని అన్ని పాఠశాలలకు అమలుచేయాలని కోరారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పించాలని, పెండింగ్ మెస్, కాస్మొటిక్ చార్జి బిల్లులు విడుదల చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న పాఠశాలలకు, కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, మరుగు దొడ్లను ఏర్పాటు చేసి స్కావెంజర్లను నియమించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ, ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు సందీప్, పాదల లవకుమార్, యాకన్న, రంజిత్, ఉత్కూరి సందీప్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



తరిగొప్పుల: మాట్లాడుతున్న ధర్మభిక్షం

పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

రఘునాథపల్లి: మండలంలోని మాదారంలో ఈజీఎస్ నిధులతో మంజూరైన రూ.20 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ గుడి రాంరెడ్డి గురువారం గ్రామస్తులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో గ్రామం అన్ని విధాలా అభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుగులోత్ రంగమ్మ, వెల్డి సర్పంచ్ కొయ్యడ మల్లేష్, మాజీ సర్పంచ్ ఆరూరి రమేష్, పంచాయతీ కార్యదర్శి నర్మద, వార్డు సభ్యులు మారబోయిన రాజయ్య, ఉమ్మగోని శ్రీహరి, ఆరూరి నర్సయ్య, నీరజ, వెన్నెల, బాల్నె రవి, విజయ, ఎండీ అస్లాం, కారోబార్ ఉమ్మగోని రాజేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ రాంరెడ్డి

'గృహలక్ష్మి' దరఖాస్తుల సర్వే

స్టేషన్‌ఘన్‌పూర్: పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చే లక్ష్యంగా సీఎం కేసీఆర్ చేపట్టిన గృహలక్ష్మి పథకానికి ప్రజలు దరఖాస్తులు చేసుకోగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వివిధ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది సర్వే చేస్తున్నారు. దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలను సమగ్రంగా సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపీఓ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుంచి మొత్తం 2,497 దరఖాస్తులు వచ్చాయన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్లు గృహలక్ష్మి దరఖాస్తులపై ఇంటింటికి వెళ్లి పరిశీలిస్తూ సర్వే చేస్తున్నారన్నారు. ఈనెల 20వరకు సర్వే పూర్తి చేసి నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామన్నారు.

మిద్దెపాక సుధాకర్ మృతి పార్టీకి తీరని లోటు

జనగామ రూరల్: మిద్దెపాక సుధాకర్ మృతి సీపీఎంకు తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ధర్మకంచకు చెందిన సుధాకర్ అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ సుధాకర్ కార్మికుల పక్షాన అనేకపోరాటాలు చేశారని గుర్తు చేశారు. బొట్ల శ్రీనివాస్, యాదగిరి, అహల్య, గోపి, వెంకటేష్, ఉపేందర్ ఉన్నారు.

విద్యుత్ సమస్యలపై 'పరిష్కార వేదిక'

చిల్పూరు: వినియోగ దారులకు విద్యుత్ పంపిణీలో ఎదురయ్యే లోపాలను, సమస్యలను సత్వరమే పరిష్కరించి వెంటనే న్యాయం చేసేందు కోసం పరిష్కార వేదికలని సీజీఆర్ఎఫ్ జనరల్ మేనేజర్ తిరుమలరావు, ఆర్.చరణ్‌దాస్ అన్నారు. మండల కేంద్రంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో గురువారం జనగామ ట్రాన్స్‌కో ఎస్ఈ వేణుమాధవ్ అధ్యక్షతన విద్యుత్ వినియోగ దారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను వినతి పత్రాల రూపంలో అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఏఓ జయరాజు, డీఈ హుస్సేన్ నాయక్, ఏడీఈ సత్యనారాయణ, ఏఈ రమేష్, ఏఏఓ స్వర్ణలత, ఎల్ఐలు యాదగిరి, చంద్రశేఖర్, కాంతయ్య, ఎల్ఎంలు అశోక్, రత్నాకర్, జయకుమార్, రాజిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.



వినతి పత్రాలు తీసుకుంటున్న అధికారులు

హామీలను విస్మరించిన కేసీఆర్



కొడకండ్ల: వినతిపత్రం అందజేస్తున్న రామ్మోహన్‌రెడ్డి

కొడకండ్ల: మాయ మాటలతో బూరడి కొట్టించి ఇచ్చిన హామీలను విస్మరించిన ఘనుడు సీఎం కేసీఆర్ అని బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం ఉపేందర్ అధ్యక్షతన తహసీల్దార్ కార్యాలయం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేదలు ఆత్మగౌరవంగా జీవించేలా డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇస్తానన్న కేసీఆర్ ఆచరణలో విఫలమయ్యాడని, డబుల్‌బెడ్రూం ఇళ్లపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిర్మాణం చేసిన ఇళ్లు పంపిణీ చేయకపోవడంతో మందు బాబులకు పర్మిట్‌రూంలాగా డబుల్‌బెడ్రూం ఇళ్లు మారాయని ఆయన ఆరోపించారు. ఇచ్చిన హామీలను నేరవేర్చాలని తహసీల్దార్ అంజయ్యకు వినతిపత్రం సమర్పించారు. కోటేశ్వర్‌రావు, లక్ష్మణ్, యాకూబ్, ఆంజనేయులు, సురేష్, అజయ్, సుధాకర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి

జఫర్‌గఢ్: నీలువ నీడలేని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ అన్నారు. ఈ మేరకు గురువారం మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వలి పాషా, తిరుపతి, నాగేష్, లింగస్వామి, యాదగిరి, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాలు

లింగాలఘణపురం: గ్రామాల్లో ఉచిత పశువైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, వ్యవసాయ, పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీవీఏహెచ్ఓ డాక్టర్ మనోహర్ అన్నారు. గురువారం నాగారంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. పశువులకు గాలికుంటు, లంపీ వైరస్, నట్టల నివారణ మందులను ఉచితంగా వేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పాలకేంద్రం చైర్మన్ రాధమ్మ, డాక్టర్ అనిత, ఎల్ఎస్ఏ శ్రీధర్, సరస్వతి, వీఏ అనిల్‌కుమార్, పశుమిత్ర శ్రావణి, గోపాలమిత్ర నాగరాజు పాల్గొన్నారు.



పశువైద్య శిబిరంలో డీవీఏహెచ్ఓ మనోహర్

సాయిబాబా ఆలయంలో చోరీ

జనగామ: జిల్లా కేంద్రం హైదరాబాద్ రోడ్డున ఉన్న సాయిబాబా ఆలయంలో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆలయ ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి లోనికి చొరబడిన దుండగులు స్వామి చెవులకు అలంకరణగా ఉన్న 10 గ్రాముల రెండు దుద్దులు, అక్కడే ఉన్న రూ.4వేల నగదు, హుండీని ఎత్తుకెళ్లారు. హుండీ తాళం పగులగొట్టి అందులోని చిల్లర సైతం తీసుకుని రోడ్డు పక్కన పడేశారు. తెల్లవారుజామున ఆలయ ప్రధాన పూజారి పాలకుర్తి కోదండరామశర్మ టెంపుల్‌కు చేరుకోగా తాళం పగులగొట్టి కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడికి చేరుకున్నారు. సీసీ పుటేజీల ద్వారా దొంగల కదలికలను పరిశీలించారు. పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డుపక్కన పడేసిన హుండీ



స్వామి వారి చెవులను చూపిస్తున్న పూజారి

సంక్షిప్త సమాచారం

బాధిత కుటుంబాలకు పరామర్శ

పాలకుర్తి టౌన్: పాలకుర్తి మండలం మల్లంపల్లి ఉప సర్పంచ్ తంగేళ్లపల్లి యాకయ్య తల్లి యాదమ్మ(60) గురువారం మృతి చెందింది. కాగా, బాధిత కుటుంబాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. అలాగే అనారోగ్యంతో మృతి చెందిన కోతి సోమయ్య కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, అశోక్‌రెడ్డి, మైసీ రెడ్డి, రాఘవరావు, ఎల్లయ్య, శ్రీపాల్ రెడ్డి, రాజన్న, సురేందర్, సంతోష్ దేవా ఉన్నారు.

స్కూల్ బ్యాండ్ అందజేత

చిల్పూరు: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి, అరోరడిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పాగాల రఘోత్తం రెడ్డి గురువారం స్కూల్ బ్యాండ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పద్మాదేవి, సోమేశ్వర్, శిరీష, సబేరాభేగం తదితరులు పాల్గొన్నారు. అనంతరం రఘోత్తంరెడ్డిని ఉపాధ్యాయ బృందం సన్మానించింది.

బీఆర్ఎస్ పాలనకు గుణపాఠం చెప్పాలి

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిరంకుశ, నియంత పాలన సాగుతుందని, రానున్న రోజుల్లో సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ అన్నారు. ఘన్‌పూర్ నియోజకవర్గంలో డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ ఆధ్వర్యంలో చేపడుతున్న హాత్ సే హాత్ జోడో యాత్ర గురువారం రాత్రి మండలంలోని శివునిపల్లిలో నిర్వహించారు. శివునిపల్లి బొడ్రాయి వద్ద ప్రారంభించిన ర్యాలీని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పార్టీ శ్రేణులతో కలిసి చేపట్టారు. అనంతరం స్థానిక వివేకానంద చౌరస్తా వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. నాయకులు తూటి నర్సింహారెడ్డి, నీల వెంకటేశ్వర్లు, గుర్రం సోమయ్య, కోల శ్రీనివాస్, నీల రాములు, నీల రాకేష్, మాడబోయిన సమ్మయ్య, కొండ సమ్మయ్య, చింత దేవదాసు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

దేవరుప్పుల: మండలంలోని కడవెండిలో బ్రెయిన్ డెడ్‌తో మృతి చెందిన చేనేత కార్మికుడు బిట్ల కృష్ణమూర్తి (48) కుటుంబానికి బీఆర్ఎస్, పద్మశాలి సంఘం మండల నాయకుడు ఏల సోమసుందర్ గురువారం అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సాయం అందించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్త చేశారు. మంత్రి దయాకర్‌రావు సేవా స్ఫూర్తితో అభాగ్యులకు అండగా నిలుస్తానని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నల్ల ఉమేష్ పార్టీ ,గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్ ,ఉప సర్పంచ్ కాశబోయిన నగేష్ ,కో-ఆప్షన్ సభ్యులు ఎండి మజార్ పాషా, పద్మశాలి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు నగదు పారితోషికం

దేవరుప్పుల: మండలంలోని కామారెడ్డిగూడెం హైస్కూల్‌లో మహ్మద్ అబ్దుల్ మున్నా జ్ఞాపకార్థం ఆయన మనవడు గులాం రసూల్ 2022-23 పదో తరగతి బ్యాచ్ మెరిట్ విద్యార్థులకు రూ.10 వేల నగదు, జ్ఞాపికలను అందజేశారు. డీఈఓ రాము, డాక్టర్ నరేందర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రారెడ్డి, మండల నోడల్ అధికారి ఉపేందర్, హెచ్‌ఎం శ్రీలత పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

జఫర్‌గఢ్: మండలంలోని ఉప్పుగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 35 మంది 10 తరగతి విద్యార్థులకు గ్రామ వాస్తవ్యులు చిల్లర ఉపేందర్ జ్ఞాపకార్థం వెంకటేశ్వర డయాగ్నోసిస్ స్టేషన్‌ఘన్‌పూర్ వారు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాత చిల్లర బాలకృష్ణ, సర్పంచ్ గాదెపాక సువర్ణ అయోధ్య, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, పంచాయితీ కార్యదర్శి సమ్మయ్య, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ యాకయ్య, భగవంతు, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెరిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉపేందర్



లింగాలఘణపురం: పెరిక కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని నవాబుపేటకు చెందిన ముత్తినేని ఉపేందర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు మద్దె లింగయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.